జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శుక్రవారం 22, జనవరి 2026 | www.prajajyothinews.com | పేజీలు :10

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం
- బిజెపిలో చేరిన 18 వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నేతలు

వివరాలు5లో..





## ప్రాణం అయినా ఇస్తాం కానీ
# మా భూములు ఇవ్వము

- రైతులకు న్యాయం జరిగే దాకా పోరాడుటాం
- చేవెళ్ల సాక్షిగా ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంనది



షాబాద్ జనవరి 22 (ప్రజాజ్యోతి) : రైతులకు న్యాయం జరిగే వరకు రైతుల పక్షన పోరాడుతామని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్కుమార్ అన్నారు. గురువారం షాబాద్మండలం కేంద్రం లోని రేగడిదోస్వాడ, మక్తగూడ, తిమ్మా ెండ్డిగూడ, వెంకమ్మ గూడ, తాళ్లపల్లి గ్రామాల్లోని రైకుల నుండి బలవంతంగా భూసేకరణ చేపట్టిన అధికా రులకు వ్యతిరేకంగా భూ పోరాట సభను షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చే శారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజ రైన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ఇయ్యాల ప్రభుత్వం ఏమి చేస్తుందని చేవెళ్ల సాక్షిగా ప్రభుత్వం ఏ విధం గా మోసం చేస్తుంనది. ఇదే చేవెళ్లలో ఇప్పుడు ఉన్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను తీసుకు వచ్చి ఆనాడు రేవంత్ రెడ్డి

వివరాలు7లో..

## రావిరాల పెద్ద చెరువులో ప్రమాదకరంగా విస్తరిస్తున్న
# గుర్రపు డెక్క

- పెరుగుతున్న గుర్రపు డెక్కతో ఆందోళన వ్యక్తం చేస్తున్న మత్స్య కార్మికులు
- గుర్రపు డెక్క తో ఇబ్బంది పడుతున్న మత్స్య కార్మికులు
- గుర్రపు డెక్క తొలగించాలని అధికారులకు నాయకులకు విజ్ఞప్తి చేసిన ఫలితం శూన్యం
- గతంలో గుర్రపు డెక్కను తొలగిస్తాం మత్స్య కార్మికులకు కేఎల్ఆర్ హామీ





## వికారాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ ప్రతినిధి,జనవరి 22( ప్రజా జ్యోతి): వికారాబాద్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందు కు సంబంధిత శాఖలు సమన్వయం

9లో..

# తల్లిదండ్రులు తమ పిల్లల్ని గురుకులాల్లో చేర్పించాలి

- గురుకుల విద్యాసంస్థ జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్
- సర్పంచ్ నీలం ఝాన్సీ అధ్యక్షతన అవగాహన సదస్సు
- గురుకులాల్లో నాణ్యమైన విద్య, ఉత్తమ భవిష్యత్తు
- ఈనెల 25 వరకు గురుకులాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

5లో..



## మట్టి దొరకక జీవనాధారం
# కోల్పోతున్నాం

4లో..



# మైలార్దేవుపల్లి డివిషన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి

**-మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**-మైలార్దేవుపల్లిలో 20 లక్షల నిధులతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి**





**రాజేంద్రనగర్, జనవరి 22 (ప్రజా జ్యోతి)** మైలార్దేవుపల్లి డివిషన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్దేవుపల్లి డివిజన్ పరిధిలోని మైలార్దేవుపల్లి విల్లేజ్ లో పరిసర ప్రాంతాల్లో దాదాపు అన్ని ప్రాం తాల్లో జాయింట్ కలెక్షన్ పనులు పూర్తి అయ్యే విధంగా అభివృద్ధి పనులలో భాగంగా దాదాపు 20 లక్షల రూపాయల విలువగల నూతన భూగర్భ డ్రైనేజ్ వ్యవస్థ పైప్ లైన్ పనులను డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హెచ్డబ్ల్యూఎస్ అదికారులతో కలిసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులలో ఎక్కడ కూడా నాణ్యత లోపాలు లేకుండా పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ సకాల ంలో నిర్ణీత సమ యంలో పనులను పూర్తి చేసి డివిజన్ ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను ఆదేశించారు.ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పనే ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యత కొరవ డితే సహించేది లేదన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరగా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌బ్ల్యూఎస్ డిజి ఎం ఖదీర్, లోక్ నాథ్, నాయకులు శేఖర్ యాదవ్,కుంబ యాదయ్య,జగన్ యాదవ్, మల్లిఖార్జున్, దయానంద్, మధుసూదన్ రెడ్డి,ఎన్ను శంకర్ రెడ్డి,రవీందర్ రెడ్డి, ఉమా మహేశ్వర్,దయానంద్,మజర్, జిహెచ్ఎంసి సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

# మరణించిన కార్మికుని కుటుంబానికి 10 లక్షలు ఇప్పించిన సిఐటియు (బిసిడబ్ల్యూ) రంగారెడ్డి జిల్లా నాయకులు



**రాజేంద్రనగర్,జనవరి 22 (ప్రజా జ్యోతి)** హైదరాబాద్ బేగంపేట పరిధిలోని స్నే హ శ్రీ అపార్ట్మెంట్లో కిందపడి మరణించిన ఇటికాల శ్రీనివాస్ అనే కార్మికునికి స్నేహ శ్రీ యజమాన్యంతో చర్చలు జరిపి 10 లక్షల రూపాయలు ఆర్థిక సహాయాన్ని రంగారె ండ్డి జిల్లా సిఐటియు, నిర్మాణ కార్మిక సంఘం ఉపాధ్యక్షులు బచ్చలకూర స్వా మి,సిఐటీయూ పూర్తి కాలం కార్యకర్త నరేష్ మృతుడి కుటుంబ సభ్యులకు ఇప్పిం చా రు.యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం కొన్నంపేట గ్రామానికి చెం దిన ఇటికల శ్రీనివాస్ దినసరి కూలీగా పనిచేసే ఇతను స్నేహ శ్రీ అపార్ట్మెంట్లో ఉన్న చెట్టు కొమ్మలని తొలగించుటకు పనికి వెళ్ళి చెట్టుకొమ్మలను తొలగిస్తూ కాలుజారి చెట్టు పై నుంచి కింద పడి తలకు బలమైన గాయం కావడంతో వెంటనే చికిత్స కోస ం గాంధీ ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అక్కడే మృతిచెందారు. కాళీ మంది ర్ అడ్డ అధ్యక్షులు బాకీ అశోక్ కు సొంత బావ కావడంతో ఈ విషయాన్ని వెంటనే బీసీ డబ్ల్యూ రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ బచ్చలకూర స్వామికి తెలియజే యడ ంతో వెంటనే గాంధీ ఆసుపత్రికి చేరుకొని అక్కడ విషయాన్ని తెలుసుకొని స్నేహ శ్రీ యాజ టమా న్యంతో మాట్లాడి మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకో వాలని కోరగా వాళ్లు స్పందించి మానవతా హృదయంతో 10 లక్షల రూపాయల చెక్కను కార్మికుని కుటుంబ సభ్యులకు అందించారు. కార్మికుని కుటుంబ సభ్యులు సిఐటియు నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేష్, రేఖ్య నాయక్, రవి, నరసింహ, బోగారం వెంకటేష్ శ్రీనివాస్, అంజి, అరవింద్ కుర్మంతి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీలో యూనియన్లపై ఉన్న అంశాలు ఎత్తివేయాలి

**-రిటైర్ అయిన ఆర్టీసీ ఉద్యోగులకు అన్ని సౌకర్యాలు వెంటనే చెల్లించాలి**

**-ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ**

**-ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో ముందు నల్ల బ్యాడ్జీలతో డిమాండ్ డే**



**రాజేంద్రనగర్, జనవరి 22 (ప్రజా జ్యోతి)** ఆర్టీసీలో యూనియన్లపై ఉన్న అంశాలు ఎత్తివేయాలని ఆర్టీసీ స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కృష్ణ డిమాండ్ చేశారు.టీజీఎస?ర్టిసి స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ) రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ఆర్టీసీ డిపో ముందు ఆర్టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కార్మికులు డిమాండ్ బ్యాడ్జీలు ధరించి డిమాండ్ డే గా పాటించారు.ఆర్టీసీ కార్మికులు డిమాండ్ బ్యాడ్జిలు ధరించి విధులకు హాజరైనారు. ఈ సందర్భంగా స్టాఫ్ అండ్ వర్కర్స్ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కృష్ణ, మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా రని, గత ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చా లని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీలో యూనియన్ల పై ఆంక్షలు ఎత్తివేసి గుర్తింపు సం ఘం ఎన్నికలు జరపాలని కోరారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రాష్ట్రంలో అమలు చేయబోమని రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి పంపాలని అన్నారు. విద్యుత్ బస్సుల విధానములో మార్పులు చేసి ఆర్టీసీలకు అవకాశం కల్పించాలని కోరారు. ప్రజలు మరియు ఆర్టీసీలపై భారాలు మోపే విద్యుత్ సవరణ బిల్లు 2025 ను ఉపసంహరించుకోవాలని అన్నారు. రిటైర్ అయిన వారికి రావలసిన అన్ని రకాల బకాయిలను వెంటనే చెల్లించాలని యాజమాన్యాన్ని కోరారు. ఎం వి ఆక్ట్ 2019లో సవరణ చేయాలి, 2021 మరియు 2025 వేతన ఒప్పందాలను చేయాలి 2017 వేతనాల ఆధారంగాఅలవెన్స్ లను పెంచాలని అన్నారు. 29 కార్మిక చట్టాల స్థానం లో తెచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల డిమాండ్ల సాధన కోసం ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త కార్మిక సంఘాల సమ్మెలో ఆర్టీసీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిపో కమిటీ నాయకులు , కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద విద్యార్థులకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేయూత



**రాజేంద్రనగర్,జనవరి 22 (ప్రజా జ్యోతి)** రాజేంద్రనగర్ నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్, హైదర్షాకోట్ డివిజన్ 123 పరిధిలోని ,సాయిరాం గౌడ్ గత సంవత్స రం మృతిచెందారు. వారి కుమార్తెలు వైష్ణవి, సుభాషినిలు చదువు నిమిత్తం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సంప్రదించగా హాస్టల్ కొరకు సిఫారసులు లేఖను అందజేశా రు.ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చొరవ తో ఇద్దరు విద్యార్థినిలు కీసరలోని బాలికల ప్రభు త్వ హాస్టల్లో సీటు పొందారు. తండ్రి లేని పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేసిన ఎమె మ్మెల్యేనజ అభినందనలు తెలియజేస్తూ వారి తల్లి అపర్ణ, బంధువులు శ్రీనివాస్ గౌడ్, హరీష్ గౌడ్ తదితరులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నహ శాలువాతో ఘనంగా సన్మానించారు.

# బి.యన్.రెడ్డి అభివృద్ధి కొరకు నిధులు మంజూరు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఫేస్ 1 కాలనీలో రూ 53 లక్షల రూపాయలతో స్ట్రాం వాటర్ డ్రైన్ అభివృద్ధి కొరకు నిధు లు మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా ఈ రోజు పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ?ంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి ప్రారంభిం చడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ ఒకటొకటిగా కాలనీలోని ప్రతి సమస్య పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియ జేయడం జరిగిందిఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఈ ఈ నాగేందర్ గౌడ్, డి ఈ కనకయ్య, ఏ ఈ మల్లికార్జున్ గౌడ్, కాలనీ అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి, దేవి పోచమ్మ ఆలయ చైర్మన్ ప్రదీప్ రెడ్డి, హరిహర పురం కాలనీ అధ్యక్షులు శంకరయ్య గౌడ్,కాలనీ ఉపాధ్యక్షులు రాములు, ధనరాజ్ ప్రధాన కార్యదర్శి ,రవి కిరణ్ సహ కార్యదర్శి నవీన్ కుమార్ కోశాధికారి, శ్రీనివాస్ సాంస్కృతిక కార్యదర్శి,శ్రీనివాస్ గౌడ్, ఈసీ మెంబెర్, ప్రభాకర్ మెంబెర్ అజయ్ యలమంచి కాశి రెడ్డి జంబుల, ఈసీ మెంబెర్ హరి గోపాల్, ఈసీ మెంబెర్ రామచంద్ర మూర్తి, ఈసీ మెం బెర్, సత్యనారాయణ రెడ్డి,సత్యనారాయణ మూర్తి,. ప్రసాద్ ,మాల్రెడ్డి రామ్ రెడ్డి ,పురం నర్సింహా రెడ్డి,అమర్ నాత,భిక్షపతి మరియు పార్టీ డివిజన్ బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ మరియు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరండి

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కాంచన లత**

**- టిఎస్ మోడల్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్ల ప్రచారం**



**చేవెళ్ల జనవరి 22(ప్రజా జ్యోతి):** చేవెళ్ల ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లను పెంచేందుకు లెక్చరర్లు నడుం బిగించారు. రెగ్యులర్ అధ్యాపకులతోపాటు, కాం ట్రా క్ట్ అధ్యాపకులు సైతం కదం కలిపారు. 'రండి.. ప్రభు త్వ కాలేజీల్లోనే చేరండి..' అంటూ క్యాంపెయిన్ ప్రారంభించారు. గురువారం చేవెళ్ల మున్సిపల్లో టీఎస్ మో డల్ జూనియర్ కాలేజీలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు డాక్టర్ విజయలక్ష్మి విష్ణు ప్రియ కవిత రఫియా సుల్తానా మహేందర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఉన్నత విద్యా ప్రా ధాన్యత ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో లభించే అవకాశాలు వసతులు ఉపాధి అవకా శాల పైన స్పష్టమైన అవగాహన కల్పించారు. విద్యార్థులను భవిష్యత్తు లక్ష్యాల దిశ గా ప్రోత్సహించేందుకు కృషి చేస్తామని విద్యార్థులకు తెలిపారు. ప్రచారం నిర్వహి స్తున్న అధ్యాపకులను ప్రిన్సిపల్ కాంచనలత అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈ అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి

**- అభివృద్ధితో ఆదరణ జక్కిడి రఘువీర్ రెడ్డి బిఆర్ఎస్ సీనియర్ నాయకులు**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** జి.ఎస్.ఐ డివిజన్ పరిధిలోని శ్రీసాయి నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ ప్రాంగణంలో జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సొంత నిధులతో ఏర్పాటు చేసిన బోర్‌వెల్‌కు మోటార్ ఫిట్టింగ్ పనులను పూర్తి చేయించి, కాలనీ వాసులతో కలిసి ప్రారంభించడం జరిగిందని జక్కిడి రఘువీర్ అన్నారు కాలనీ వాసులకు ఇచ్చిన మాట నిలబెట్టుకొని, వారికి సహాయ పడగలిగినందుకు చాలా సంతోషంగా ఉందని, భవిష్యత్తులో కూడా కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తానని ఈ సందర్భంగా వారికి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం కాలనీ పెద్దలు, నివాసులు తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజ్ పనులకు శంకుస్థాపన

**- రాగుల వెంకటేశ్వర్ రెడ్డి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీలో అత్యంత కీలకమైన డ్రైనేజ్ పైప్?లైన్ పనుల శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి స్వయంగా పాల్గొని డ్రైనేజ్ పైప్‌లైన్ పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు. ప్రశాంత్ నగర్ కాలనీ వాసులు గత 15 సంవత్సరాలుగా డ్రైనేజ్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ, ఇప్పటివరకు ఏ ప్రభుత్వమూ, ఏ ప్రజాప్రతినిధీ ఈ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ముందుకు రాలేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమస్యపై ప్రత్యేక దృష్టి సారించిన కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , ప్రజల అవసరాలను గుర్తించి డ్రైనేజ్ పైపులైన్ పనులను ప్రారంభించడంపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ పాశం అశోక్ గౌడ్ నేలపాటి రామారావు కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయ డైరెక్టర్ కవిత క్రిస్టినా కాలనీ అధ్యక్షులు హరిందర్ రెడ్డి మల్లికార్జున్ నగర్ కాలనీ అధ్యక్షులు నర్సి రెడ్డి అభ్యుదయ నగర్ కాలనీ అధ్యక్షులు గంగి రెడ్డి ప్రశాంత్ నగర్ కాలనీ అధ్యక్షులు బాలాజీ నాథ్ , కార్యదర్శి కరుణాకర్ రెడ్డి కాలనీ వాసులు వీరస్వామి, బీజేఎం రెడ్డి, రంగయ్య చౌదరి, వీవీఎన్ బాబు, ఉపేందర్ రెడ్డి, యుగేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, కృష్ణ రెడ్డి, శ్రీనివాసులు, కృష్ణమూర్తి, పద్మా రెడ్డి, గుంటి జంగయ్య కాలనీ నివాసి ప్రకాశ్ గారు, గుంటి జంగయ్య కాలనీ మహిళా మండలి అధ్య క్షురాలు శ్రీమతి ఎర్ర భాను తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ డ్రైనేజ్ పైప్‌లైన్ పనులు పూర్తయితే కాలనీలోని మురుగు నీటి దుర్వాసన, ఆరోగ్య సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని, చక్కటి వాతావరణం ఏర్పడుతుందని కాలనీ వాసులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, పరిష్కార దిశగా కార్యాచరణ చేపడుతున్న కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి నాయకత్వం వనస్థలిపురం డివిజన్ అభివృద్ధికి బలమైన పునాది వేస్తోందని అన్నారు ఈ కార్యక్రమంలో కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## బిజెపి బస్తీ బాటలో బోర్ వాటర్ సమస్య పరిష్కారానికి హామీ



**బోయిన్ పల్లి, జనవరి 22. (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ నిర్వహిస్తున్న "బస్తీ బాట" కార్యక్రమం భాగంగా కంటోన్మెంట్ వార్డు నెంబర్--2 గన్‌బజార్, ఎయిర్‌లైన్స్ గేట్ ప్రాంతంలో పర్యటన జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు నెంబర్- -2 బిజెపి మాజీ అధ్యక్షులు మాదారపు అశోక్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక బస్తీవాసులు ఎదుర్కొంటున్న తీవ్ర బోర్ వాటర్ సమస్యను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. బోర్ నీరు సక్రమంగా అందక ఇబ్బందులు పడుతున్నామని, ఇంటింటికి బోర్ వాటర్ కనెక్షన్లు మంజూరు చేయాలని బస్తీవాసులు విజ్ఞప్తి చేశారు. ఈ సమస్యను కంటోన్మెంట్ సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ మెంబర్ భానుక నర్మద మల్లికార్జున్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భానుక నర్మద మల్లికార్జున్ మాట్లాడుతూ, త్వంలో ఎయిర్‌లైన్స్ గేట్ సమీపంలో ఉన్న బోర్‌ను రిపేర్ చేయించి, ఇంటింటికి బోర్ వా టర్ కనెక్షన్లు మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని గురువారం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చిట్టిబాబు, కిరణ్ కుమార్, బీమ్ రావు, నాగేష్, వినయ్‌తో పాటు స్థానిక బస్తీవాసులు అమరేందర్ రెడ్డి, సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మహిళా సోదరీమణుల భారీ మద్దతుతో 3వ రోజు రిలే నిరాహార దీక్ష



**బోయిన్ పల్లి, జనవరి 22. (ప్రజా జ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వ మున్సిపల్ కార్పొరేషన్‌లో కంటోన్మెంట్ బోర్డు విలీనం కోసం కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన రిలే నిరాహార దీక్ష గురువారం 3వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మహిళా సోదరీమణులు భారీ సంఖ్యలో తరలివచ్చి దీక్షలో పాల్గొని తమ మద్దతును తెలియజేశారు. 3వ రోజు దీక్షా శిబిరాన్ని పలువురు నాయకులు, పలు సంఘాల నేతలు, కాలనీ ,బస్తీల ప్రజలు సందర్శించి ఎమ్మెల్యే శ్రీ గణేష్ చేపట్టిన పోరాటానికి సంఘీభావం తెలిపారు. ముఖ్యంగా టిపిసిసి ఉపాధ్యక్షులు, సనత్‌నగర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కోట నీలిమ, సికింద్రాబాద్--మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దీపక్ జాన్, తోటకూర వజ్రేష్ యాదవ్, టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, సికింద్రాబాద్ బార్ అసోసియేషన్, ఓల్టాస్ ఎంప్లాయిస్ అసోసియేషన్, షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి సభ్యులు తదితరులు దీక్షకు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ, కంటోన్మెంట్ బోర్డు విలీనం కోసం జరుగుతున్న ఈ పోరాటం కంటోన్మెంట్ ప్రజల ఆత్మగౌరవానికి సంబంధించిన ఉద్యమమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ ఉద్య మాన్ని తేలికగా తీసుకుంటే ఇది రాష్ట్ర వ్యాప్త ఉద్యమంగా మారుతుందని హెచ్చరించారు. మహిళలు ఎక్కడ ఉంటే దేవతలు అక్కడ ఉంటారన్న నానుడి నిజమవుతోందని, ఇంతమంది మహిళలు దీక్షలో కూర్చోవడం శుభ పరిణామమని పేర్కొన్నారు. ఇక కంటోన్మెంట్ ప్రాంత ప్రజలను అభివృద్ధికి దూరం చేస్తున్న కేంద్ర ప్రభుత్వ వైఖరిపై తీవ్ర విమర్శలు గుప్పించారు. నిధులు లేని కంటోన్మెంట్ బోర్డు ప్రజల కు న్యాయం చేయలేదని, ఈటెల రాజేందర్ కంటోన్మెంట్ బోర్డు విలీనంపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. విలీనం చేయకపోతే కంటోన్మెంట్ ప్రజలు కేంద్ర ప్రభుత్వానికి, బీజేపీ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.



## రావిరాల పెద్ద చెరువులో ప్రమాదకరంగా విస్తరిస్తున్న గుర్రపు డెక్క

**-పెరుగుతున్న గుర్రపు డెక్కతో ఆందోళన వ్యక్తం చేస్తున్న మత్స్య కార్మికులు**

**- గుర్రపు డెక్క తో ఇబ్బంది పడుతున్న మత్స్య కార్మికులు**

**- గుర్రపు డేక్క తొలగించాలని అధికారులకు నాయకులకు విజ్ఞప్తి చేసిన ఫలితం శూన్యం**

**- గతంలో గుర్రపు డెక్కను తొలగిస్తాం మత్స్య కార్మికులకు కేఎల్ఆర్ హామీ**



**మహేశ్వరం, జనవరి 22, (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ?ంసి పరిధిలో రావిరాల పెద్ద చెరువు లో రోజురోజుకు పెరుగుతున్న గుర్రపు డెక్క పై మత్స్య కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు గుర్రపు డెక్క పెరగడంతో మత్స్య కార్మికుల అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అంతేకాకుండా గుర్రపు డెక్క తో చేపలు మరణిస్తాయని మత్స్య కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేపల వేట కూడా ఇబ్బందిగా మారుతుందని గతంలో మున్సిపల్ అధికారులకు మత్స్య శాఖ అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగిందని సమస్యను పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేసినప్పుడు కచ్చితంగా గుర్రపు డెక్కను తొలగిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అదేవిధంగా స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ దృష్టికి తీసుకెళ్లినప్పుడు అధికారులతో మాట్లాడి వెంటనే గుర్రపు డెక్కను తొలగిస్తామని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. కానీ రోజులు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు గుర్రపు డెక్కను తొలగించలేదని మత్స్య కార్మికుల ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో మత్స్యశాఖ అధికారులకు నాయకులకు ఎన్నోసార్లు విజ్ఞప్తిలు వినతి పత్రాలు ఇచ్చిన ఫలితం లేకుండా పోయిందని మత్స్య కార్మికుల ఆందోళన వ్యక్తం చేశారు. గుర్రపు డెక్క పెరగడంతో చేపల మృతి చెంది అవతకాశం ఉంటుందని మత్స్య కార్మికులు చేపల వేటకు కూడా ఇబ్బందిగా మారుతుందని తక్షణమే రావిరాల పెద్ద చెరువులో ఉన్న గుర్రపు డెక్కన తొలగించా లని మత్స్య కార్మికులు అధికారులను నాయకులను ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్ ని మత్స్య కార్మికులు కోరుతున్నారు.

# మట్టి దొరకక జీవనాధారం కోల్పోతున్నాం

### -మట్టిపాత్రలకు ఆదరణ పెరుగుతున్నా కనుమరుగవుతున్న కుమ్మరి వృత్తి



**మేడ్చల్ జనవరి 22 (ప్రజాజ్యోతి):** మేడ్చల్ పట్టణంలో కుమ్మరి కులస్తులకు వాళ్ల కులవృత్తి అయినటువంటి కుండలు దీపాలు గురుగులు మొదలైనవి తయారు చేసుకోవడానికి మట్టి దొరకక తీవ్ర ఇబ్బందులు తిప్పలు పడుతున్న కుమ్మరి మహిళలు.. మేడ్చల్ కుమ్మరి మహిళలు వారి జీవన సమావేశం ఏర్పాటు చేసుకొని మాట్లాడుతున్న సమయంలో బిజెపి మహిళా నాయకురాలు బచ్చు కృష్ణప్రియ మల్లారెడ్డికి కనపడ్డారు. కృష్ణప్రియ మీ సమస్య ఏంటి అని అడగగా కుమ్మరి మహిళలు మాట్లాడుతూ.. అమ్మ మేము బతకుడే కష్టమైపోయింది, మేడ్చల్ లోని వివిధ చోట్లలో చిన్న చెరువులు, కుంటలు అన్ని కూడా కబ్జాలు చేసి గృహ సముదాయాలు నిర్మించడం వల్ల మాకు మట్టి దొరకడం లేదు తద్వారా కుండలు మట్టితో తయారు చేసే ఇతర సామాగ్రిని మేము తయారు చేసుకొని అమ్ముకొని మా కడుపు నింపుకోలేకపోతున్నాము మాకు తరతరాలుగా జీవనాధారము ఈ మట్టితో తయారు చేసుకునే రకరకాల వస్తువులే.. కానీ ఇప్పుడు మాకు అది కరువైపోయింది ఎక్కడెక్కడ నుంచో వచ్చి జీవనం కొనసాగిస్తూ పువ్వులని పండ్లని అమ్ముకుంటున్న వాళ్ళ ఎందరో బతుకుతున్నారు కానీ మాకు వచ్చిన ఒకే ఒక పని ఈ కుమ్మరి పని దీని వైపు మాత్రం ఎవరూ కూడా తిరిగి చూసి మాకంటూ రోడ్ల మీద కొంచెం చోటు కూడా ఇవ్వడం లేదని వాపోయారు. మరి మేము బతికేది ఎలా మట్టి దొరకకపోతే మాకు వచ్చిన పని మేము చేసుకొనేది ఎలా... అందరూ ఓట్ల కోసం వస్తున్నారు వెళ్తున్నారు కానీ మమ్మల్ని పట్టించుకున్న నాధుడే లేడు అంటూ మొరపెట్టుకుంటున్నారు.. కింది బస్తీలో నీటి కొరత కూడా తోడైంది మా జీవితాలు నరకంగా మారుతున్నాయి రేపు మా చేతికి అందిన కొడుకులకు పిల్లను ఇవ్వాలన్న అందరూ భయపడేలా ఈ మేడ్చల్ లో ఉన్న వారి బతుకులు తయారయ్యాయని తమ బాధలను వెల్లడించుకున్నారు.. మా సమస్యలు అందరూ తెలుసుకోవాలని వాళ్లకు సహాయం చేయాలని తన వంతు ప్రయత్నం ఎంతో చేస్తానని కృష్ణప్రియ మల్లారెడ్డి వారికి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.మేడ్చల్ పట్టణంలో లైబ్రరీ దగ్గర ఉన్నటువంటి తుమ్మచెరువు దగ్గర నుంచి గతంలో మట్టి సేకరించే వాళ్లమని చెరువులో నీరు ఉండడం వల్ల మట్టి దొరకడం లేదని 25 సంవత్సరాల క్రితం ఆ నీరు ఉపయోగపడేవి కానీ ఇప్పుడు కాలనీలో ఏర్పడ్డ తర్వాత ఎవరు కూడా ఆ చెరువు వైపు చూడడం లేదు వాటిని ఎవరు ఉపయోగించుకోవడం కూడా లేదు ఆ నీటిని తొలగిస్తే దాని కింద ఉన్నటువంటి ఆ మట్టి మాకు ఎంతో ఉపయోగకరమైనది ఆ నీళ్ళని తొలగించాలని అందరం కోరుతున్నామన్నారు. మేము తయారు చేసిన కుండలు తదితర సామాన్లను అమ్మకుండా రోడ్లమీద కొంచెం చోటు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకురాలు బచ్చు కృష్ణప్రియ మాట్లాడుతూ తన వంతు ప్రయత్నంగా నాకు తోచిన సహాయం చేస్తానని వారికి హామీ ఇవ్వడం జరిగింది.



**మట్టిపాత్రలకు ఆదరణ పెరుగుతున్నా కనుమరుగవుతున్న కుమ్మరి వృత్తి**

చెమట చుక్కలను చిందించి మట్టి పాత్రలను తయారు చేస్తున్నారు కుమ్మరులు. కులవృత్తినే నమ్ముకొని, వివిధ రూపాల్లో ఆకట్టుకునే విధంగా పాత్రలు తీర్చిదిద్దుతూ ఉపాధి పొందుతున్నారు. మట్టి పాత్రలకు ఆదరణ పెరుగుతున్నా కుమ్మరి కులస్థుల వృత్తి కనుమరుగు అవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా కరోనా వ్యాధి ఎంతటి భీబత్సం సృష్టించింది అనేది అందరికీ తెలిసిన విషయమే. కరోనా ఉదంతం ప్రతి ఒక్కరికీ ఆరోగ్యంపై జాగ్రత్తలు నేర్పించింది. మట్టి పాత్రలను వాడుకోవడం, మట్టి కుండలో నీరు త్రాగడం వంటివి చేస్తున్నారు. ఈ మట్టి పరికరాలు మన రాష్ట్రంలో తయారీ దారులు తక్కువ అవడంతో ఇతర రాష్ట్రాల వారు తయారు చేసినవి ఎక్కువగా ఉపయోగంలోకి వస్తున్నాయి. రానున్న రోజుల్లో మట్టి పాత్రలకు డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నా తయారు దారులు లేకపోవడం, కుమ్మరి కులస్థులు వృత్తిని వదిలేయడం వెనక ఉన్న కారణాలు ఎండాకాలం స్థానిక చెరువుల నుంచి మేలురకమైన మట్టిని కుమ్మరులు సేకరిస్తుంటారు. ఇలా సేకరించిన మట్టిలో రాళ్లు, చెత్త లేకుండా చేసి ప్రత్యేకంగా జల్లెడ పట్టి ఒకచోట నిల్వచేసి ఉంచుతారు. కుండల తయారీకి ఒకరోజు ముందుగా మట్టిని నానబెట్టి కుండలను కాల్చిన సమయంలో మిగిలిన బూడిద మట్టిని మరుసటి రోజు అందులో తొక్కుతారు. మిశ్రమాన్ని ముద్దలుగా తయారు చేస్తారు. ఇలా తయారు చేసిన మట్టిని కుమ్మరి సారె మీద ఉంచి కుండలను తయారు చేస్తుంటారు. ఇలా తయారు చేసిన కుండలను వారం రోజుల పాటు ఆరబెట్టి, బట్టిలో కాలబెట్టిన తర్వాత అమ్మకం చేస్తుంటారు. ఇలా కుండా తయారు చేసి అమ్మకానికి వచ్చే వరకు సుమారు 10 రోజుల సమయం పడుతుంది. కుమ్మర వృత్తి మున్ముందు కనుమరుగయ్యే అవకాశాలు ఉన్నాయని కుమ్మర కులస్థులు అంటున్నారు. కుల వృత్తినే నమ్ముకుని కుండలు తయారు చేసి జీవనం సాగిస్తున్నా కానీ నేటి యువత కుల వృత్తిపై ఎక్కువగా ఆసక్తి చూపడం లేదు. చూపించినా వారికి నేర్పించే వారు లేరు. దీంతో ఒకప్పుడు 20 మంది కుండల తయారు దారులు ఉండగా ప్రస్తుతానికి కేవలం నలుగురు మాత్రమే ఉన్నారు. ప్రభుత్వం కుమ్మర కుల వృత్తిని అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుని అధునాతన పరిజ్ఞానం కలిగిన కుండల తయారీ శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసి నేటి యువతకు ఉపాధి ఇచ్చే విధంగా కృషి చెయ్యాలని అంటున్నారు.

## రామచంద్రగూడ గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**చెరువు కట్టమీద ఉన్న చిన్న చిన్న పిచ్చి మొక్కలు తొలగించిన**

**గ్రామ సర్పంచ్ దేవి తవుర్య నాయక్**

**ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్**

**మహేశ్వరం, జనవరి 22,(ప్రజా జ్యోతి)** రామచంద్రగూడ గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామ సర్పంచ్ దేవి తవుర్య నాయక్, ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్అన్నారు. మహేశ్వరం మండలం రామచంద్రగూడ గ్రామపంచాయతీ లో బుధవారం గ్రామ పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి తవుర్య నాయక్, ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ దేవి తవుర్య నాయక్,ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని గ్రామంలో ఉన్నటువంటి అలాగే చెరువు కట్టమీద ఉన్న చిన్న చిన్న పిచ్చి మొక్కలు తొలగించి అలాగే గ్రామంలో డ్రైనేజ్ మరమ్మతులు నిర్వహించారు.గ్రామ పరిశుభ్రత గురించి గ్రామస్తులకు తెలియజేశారు. ప్రతి ఒక్కరు చెత్తను తడి చెత్త పొడి చెత్త వేరుచేసి గ్రామపంచాయతీ వాహనంలోనే వేయాలని మనం గ్రామంలో పరిశుభ్రత పాటిస్తే



ఎలాంటి రోగాల బారిన పడకుండా ఉంటారని గ్రామంలో వీధిలైట్లు వాటర్ ఎలాంటి సమస్యలు ఉన్నా గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. నా దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దేవి నాయక్ నాయక్, ఉప సర్పంచ్ భాస్కర్ నాయక్, సర్పంచ్ తనయుడు దేవేందర్ నాయక్, వార్డ్ మెంబర్స్ కమ్లి సేవియా నాయక్, సబితా రవికుమార్, సుజాత భాస్కర్ నాయక్, వాలి గోపాల్ నాయక్, సీనియర్ నాయకులు కృష్ణ నాయక్, మాజీ ఎంపిటిసి వెంకటేష్ గౌడ్, అశోక్ గౌడ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్

**- మహేశ్వరం బీజేపీ ఇంచార్జి అందెల శ్రీరాములు యాదవ్**

**- ధర్మ రక్షణ సభకు సంపూర్ణ మద్దతు తెలిపిన**

**- ప్రైవేట్ విద్యాసంస్థల ఉపాధ్యాయులు**

**మహేశ్వరం, జనవరి 22,(ప్రజా జ్యోతి)** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం నాడు బాలా పూర్‌లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని రం గారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్?చార్జ్ అందెల శ్రీరాములు పిలుపునిచ్చారు. ఈ మేరకు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని బడంగ్ పేట్ డివిజన్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో నిర్వహించిన



టువంటి సమావేశానికి శ్రీరాములు హాజరై పలు విద్యాసంస్థల ఉపా ధ్యాయులను ప్రత్యే కంగా కలిసి ధర్మ రక్షణ సభకు సంబంధించిన కరపత్రాల ను అందజేసి సభకు హాజరుకావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు తమ సం పూర్ణ మద్దతును తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో బడంగ్ పెట్ మాజీ సర్పం చ్ నడికుడి యాదగిరి, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రేసు నరసింహారెడ్డి, తీగల సురే ందర్ రెడ్డి, కుంటి భాస్కర్, సైదులు, మల్లేష్, భువనచందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చైతన్య సేద్యం డైరీ ఆవిష్కరణ

**-కార్యక్రమంలో పాల్గొన్న మత్స్యకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయి**

**-మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు**





**మహేశ్వరం, జనవరి 22,(ప్రజా జ్యోతి)** చైతన్య సేద్యం డైరీ ఆవిష్కరణ కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయిమత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మత్స్యకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ మెట్టు సాయిమాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మత్స్య కార్మికుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తుందని మత్స్య కార్మికుల సంక్షేమ అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. మత్స్యకారుల సంఘం రాష్ట్ర సెక్రటరీ పాశం నరసింహారావు రాష్ట్రంలో అన్ని మండలాలు తిరిగి మత్స్యశాఖ అభివృద్ధి కోసం కృషి చేయాలని మత్స్య శాఖలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి చేస్తూ మత్స్య కార్మిక సంక్షేమభివృద్ధి లక్ష్యంగా పని చేయాల్సిన అవసరం ఉందని చైర్మన్ మెట్టు సాయి సూచించారు.

# మర్యాదపూర్వకంగా డిసిపిని కలిసిన యువ నాయకులు



**మొయినాబాద్ :జనవరి 23 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ పరిధిలోని యువ నాయకులు మర్యాదపూర్వకంగా డీ.సీ.పీ యోగేష్ గౌతమ్ కలవడం జరిగింది, శాలువాతో సత్కరించి,పుష్పగుచ్చం అందజేశారు, అనంతరం డీ.సీ.పీ మాట్లాడుతూ మొయినాబాద్ ప్రజలందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు, మీరు చూపిస్తున్న సహకారం, శాంతి, సౌహార్దం మా పోలీసు విభాగానికి ఎంతో బలం ఇస్తోంది,ప్రతి కుటుంబం సురక్షితంగా ఉండేలా మా పోలీసులు కృషి చేస్తున్నారు, ప్రజల సహకారం లేకుండా శాంతి సాధ్యం కాదు, మీరు ఇచ్చే సమాచారం, సూచనలు మాకు మార్గదర్శకం,యువత సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలి, చట్టాన్ని గౌరవించి, సమాజానికి ఆదర్శంగా నిలవాలి అని అన్నాడు ఇట్టి కార్యక్రమంలో అప్ప రెడ్డి గూడ గ్రామానికి చెందిన ఎర్ర అజయ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు, ఎర్ర మహేష్,6వ వార్డ్ మెంబర్, హిమాయత్ నగర్ పైలు శ్రీధర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జనరల్ సెక్రెటరీ పాల్గొన్నారు.

## జాగో భాగ్యనగర్ ఛలో బాలాపూర్

**- ధర్మ రక్షణ సభను విజయవంతం చేయండి**

**- సరూర్ నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి**



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి సహకారంతో, గణేష్ సేన ఆధ్వర్యంలో ఈ నెల 24వ తేదీ శనివారం నాడు బాలాపూర్‌లో నిర్వహించనున్న భాగంగా ధర్మ రక్షణ సభను ఘనంగా విజయవంతం చేయాలని సరూర్నగర్ కార్పొరేటర్ ఆకుల శ్రీవాణి పిలుపునిచ్చారు. అక్రమ చౌరపాటు దారులు ఆహారంలో రసాయనాలు పది రూపాయల బ్రెడ్ లో పాలకోవా వంటి మిఠాయిలలో హోటల్లో వాడే అల్లం పేస్టుల్లో రసాయన పదార్థాలు కలిపి నిశ్శబ్దంగా పురుషుల సంతానోత్పత్తిని కలగకుండా చేసి రాబోయే తరాలకు మన ధర్మ అస్తిత్వాన్ని కోల్పోయేలా కుట్రలు చేస్తున్నారని అన్నారుదేశ భద్రతను ధర్మానికి భవిష్యత్తుకు తరాల హెచ్చరిక చేస్తూ జాగో భాగ్యనగర్ ధర్మ రక్షణ సభకు సంబంధించిన కరపత్రాలను అందజేసి సభను విజయవంతం చేయాలని అన్నారు

## మున్సిపల్ ఎన్నికల్లో వామపక్ష పార్టీలతో కలిసి సిపిఐ పోటీ

**- సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య**



**చేవెళ్ల జనవరి 22(ప్రజా జ్యోతి):** రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కలిసి వచ్చే వామపక్ష, లౌకిక పార్టీలతో కలిసి సిపిఐ పోటీలో ఉంటుందని జిల్లా కార్య దర్శి పాల మాకుల జంగయ్య తెలిపారు. చేవెళ్లలోని పార్టీ కా ర్యాలయంలో జరిగిన సమా వే శం లో ఆయన మాట్లాడుతూ చేవెళ్లలో 4, మొ యినాబాద్‌లో 3, శంకర్‌పల్లిలో 3, ఇబ్రహీంపట్నంలో 2 వార్డుల్లో సిపిఐ పోటీ చేస్తు ందని చెప్పారు. ప్రజా, కార్మిక ఉద్యమాలే పార్టీకి బలమని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఏఐకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం. ప్రభులింగం, జిల్లా కార్యవర్గ సభ్యు డు వడ్ల సత్యనారాయణ, చేవెళ్ల మండల పార్టీ కార్యదర్శి ఎం. సత్తిరెడ్డి, శంకర్‌పల్లి మం డల కార్యదర్శి సుధీ,ర్ ఇన్సాబ్, జిల్లా అధ్యక్షుడు ఎండి. మక్బూల్, బీకేఎంయు జిల్లా అధ్యక్షుడు జే. అం జ య్య, సీనియర్ నాయకులు శౌరీలు, శివ, పాపయ్య, పెంటయ్య పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు తమ పిల్లల్ని గురుకులాల్లో చేర్పించాలి

**- గురుకుల విద్యాసంస్థ జాయింట్ సెక్రటరీ సక్రు నాయక్**

**- సర్పంచ్ నీలం ఝాన్సీ అధ్యక్షతన అవగాహన సదస్సు**

**- గురుకులాల్లో నాణ్యమైన విద్య, ఉత్తమ భవిష్యత్తు**

**- ఈనెల 25 వరకు గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు**




**యాచారం, జనవరి 22 (ప్రజాజ్యోతి):** తెలంగాణ గురుకులాల్లో ప్రవేశాల కోసం సర్పంచ్ నీలం ఝాన్సీ అధ్యక్షతన ఇంటింటా తిరుగుతూ నిర్వహించిన ర్యాలీ, అవగాహన సదస్సులో తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థ జాయింట్ సెక్రెటరీ సక్రునాయక్ ఇతరులు పాల్గొన్నారు. సెక్రెటరీ సక్రునాయక్ ఇతరులు మాట్లాడారు. గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి నుంచి పీజీ వరకు ప్రభుత్వం




ఉచిత విద్య, వసతి, భోజనం, పుస్తకాలు ఇతర మెరుగైన సౌకర్యాలతో నాణ్యమైన విద్య అందిస్తుందని చెప్పారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని గురుకులాల్లో చదివించడంతో ఉత్తమమైన భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. గురుకులాల్లో విద్య ప్రాధాన్యతను గుర్తించి తల్లిదండ్రులు తమ పిల్లల్ని గురుకులాల్లో చేర్పించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, జనరల్ గురుకులాలు 1023 ఉన్నాయని వీటిలో ఏటా 55 వేల వరకు 5వ తరగతిలో ప్ర వేశాలు ఉంటాయని తెలిపారు. మైనార్టీ గురుకులం మినహాయించి అన్ని గురుకులాలలో ఈ నెల 25 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, గురుకులాల లో 6,7,8,9 తరగతులలో కూడా ఖాళీగా ప్రాతిపదికన దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు, స్టేట్ ఆఫీసర్ నిర్మల, ప్రిన్సిపల్స్ లీలావతి, రామ య్య, నాగేశ్వర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ ఫ్యాకల్టి కూకుట్ల యాదయ్య, హుస్సేన్, బండారు రమేష్, సైదులు, గ్రామ పెద్దలతో పాటు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**- చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం**

**- బిజెపిలో చేరిన 18 వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నేతలు**

**చేవెళ్ల జనవరి 22(ప్రజా జ్యోతి):**రానున్న చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలని చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం అన్నారు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18 వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నేతలు మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం బిజెపి సీనియర్ నేత మల్గారి రమణారెడ్డి, పాండురంగారెడ్డి సమక్షంలో 18 వ వార్డు కు చెందిన తెలుగు బంటు జనార్ధన్ బంగారు శివకుమార్ కావలి భార్గవ్ ఋషి కుమార్ శివ సాయి గుడిసే మహేందర్ తుఫారి నరేందర్ దాసరి వెంకటేష్ బురాన్ మహేష్ చాకలి మహేందర్ తదితరులు బిజెపి పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే రత్నం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ సత్తా చాటాలన్నారు. చేవెళ్ల మున్సిపల్ పీఠాన్ని దక్కించుకోవాలని అన్నారు. పార్టీ బలపరిచిన అభ



ర్థుల గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వైభవ్ రెడ్డి, జి.వెంకట్ రెడ్డి, అల్లాడ శ్రీనివాస్ రెడ్డి, దుర్గాప్రసాద్, పామేన బాబయ్య, శేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అభిషేకర్ రెడ్డి, మహేందర్, సత్యనా రాయణ, గాజుల గూడెం శ్రీనివాస్ రెడ్డి, చంద్రయ్య, గణేష్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# ఓటుబ్యాంక్ రాజకీయాలు చేయం- అభివృద్ధే ముఖ్యం

**-జల్ పల్లి, ఫహాడీషరీఫ్, షహీన్ నగర్ డివిజన్ల నేతలతో చర్చ**

**-బూత్ స్థాయిలో కాంగ్రెస్ నేతలు పని చేయాలి**

**-జిహెచ్ఎంసి ఎన్నికల్లో అన్ని డివిజన్లు కైవసం చేసుకోవాలి**

**-మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**



**మహేశ్వరం, జనవరి 22,(ప్రజా జ్యోతి)**జల్ పల్లి మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి డీసీ వెంకట్రామ్ ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.జల్ పల్లి మున్సిపాలిటీని జిహెచ్ఎంసి విలీనం చేయటం వల్ల జల్ పల్లి, ఫహాడీషరీఫ్, షహీన్ నగర్ డివిజన్లుగా విభజన జరిగిందన్నారు. ఈ సందర్భంగా తుక్కుగూడ కార్యాలయంలో 3 డివిజన్ల నాయకులతో ప్రత్యేకంగా కే ఎల్ ఆర్ భేటీ అయ్యారు.ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ స్థానాల్లో నిలబడే అభ్యర్థులు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో పని చేయాలని కిచ్చెన్న సూచించారు. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కో- ఆర్డినేటర్స్, కమిటీ సభ్యులు కలిసి కట్టుగా బూత్ స్థాయిలో పని చేయాలని అన్నారు. ఓట్ చోరీ కాకుండా ఓటర్ల లిస్ట్ ను పరిశీలించాలని కాంగ్రెస్ నేతలకు సూచించారు.ఓటర్ల లిస్ట్ పేజీకి ఒకరిని ఇంచార్జి నియమించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా పరిశీలించాలని అన్నారు.ఏ డివిజన్ నాయకుడు అదే డివిజన్ లో పని చేయాలి ప్రజలకు అందుబాటులో ఉండాలని సమస్యలను అధికార యంత్రాంగం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూడాలని మైనార్టీ నాయకులకు, కో- ఆర్డినేటర్స్ కు పలు సూచనలు చేశారు కిచ్చెన్న గత పాలకుల మాదిరిగా ఓటు బ్యాంకు రాజకీయాలు చేయకుండా జల్ పల్లి, షహీన్ నగర్, ఫహాడీషరీఫ్ డివిజన్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండాలని లక్ష్మారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ నాయకులు పాల్గొన్నారు.



# పేదరికం పోవాలంటే బాగా చదువుకోవాలి

**- లీడ్ ఇండియా శిక్షణతో ప్రపంచస్థాయిలో పోటీ**

**- నీట్, ఎంసెట్ విద్యార్థులతో మాజీ లెక్చరర్**

**- కే ఎల్ ఆర్ ట్రస్ట్,లీడ్ ఇండియా అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**

**మహేశ్వరం, జనవరి 22, (ప్రజా జ్యోతి)** ఎంసెట్, నీట్ కు ప్రిపేర్ అవుతున్న బడుగు, బలహీన వర్గాల పిల్లలకు ప్రత్యేక నైపుణ్య శిక్షణా తరగతులను కే ఎల్ ఆర్ ట్రస్ట్, లీడ్ ఇండియా అధినేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి నిర్వహించారు. హైదరాబాద్ నాగోల్ లోని మహాత్మా జ్యోతి రావు పూలే సంక్షేమ వసతి గృహంలో 200 మంది విద్యార్థులకు స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాంను నిర్వహించారు. ఈ సందర్భంగా కే ఎల్ ఆర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న అపారమైన శక్తి, జ్ఞానం, తెలివితేటలకు లీడ్ ఇండియా శిక్షణ ద్వారా ప్రపంచ స్థాయి నైపుణ్యాలు అందిస్తున్న ట్లు తెలిపారు. పేదరికం పోవాలంటే మంచి చదువు, జ్ఞానంతో సాధ్యమని మరోసారి లక్ష్మారెడ్డి స్పష్టం చేశారు. ఏపీజే అబ్దుల్ కలాం గారి స్ఫూర్తితో ఇన్స్పైర్ అండ్ ఇగ్నైట్ ద్వారా తల్లిదండ్రులు, సమాజం, గురువులు, చదువు పట్ల గౌరవం పెంపొందేలా శిక్షణా తరగతులు ఇస్తున్నట్లు లీడ్ ఇండియా ప్రోగ్రాం కో- ఆర్డినేటర్స్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకులాల్లోని దాదాపు లక్షన్నర మంది పేద విద్యార్థులకు కే ఎల్ ఆర్ ట్రస్ట్ సౌజన్యం లీడ్ ఇండియా శిక్షణ తరగతులు ఇచ్చినట్లు టీమ్ సభ్యులు రంజిత్ తెలిపారు.

# డ్రగ్ వద్దు.. పుస్తకాలు ముద్దు

**- ఫిబ్రవరి 22న రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ లైఫ్.**

**- వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన తుంగతుర్తి రవి**




**మేడిపల్లి (ప్రజా జ్యోతి):** విద్యార్థి దశలోనే డ్రగ్స్ మహమ్మారికి బానిసై బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని జీహెచంసీ బోడుప్పల్ సర్కిల్ పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆర్వీ ఫౌండేషన్ చైర్మన్ తుంగతుర్తి రవి అన్నారు. చదువుకోవాల్సిన వయసులో విద్యార్థులు తెలిసీ, తెలియక డ్రగ్ అలవాటు చేసుకుంటున్నారని, దీంతో తల్లిదండ్రుల అశలు, ఆశయాలను దూరం చేస్తున్నారని తెలిపారు. గురువారం ఆయన సాయిప్రియ కాలనీలోని ఆర్వీ కన్‌స్ట్రక్షన్ కార్యాలయంలో రన్ ఫర్ డ్రగ్ ఫ్రీ లైఫ్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 22న ఆదివారం నారపల్లిలోని భాగ్యనగర్ నందన వనం పార్కులో 16కే, 10కే, 5కే, 3కే రన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని డ్రగ్ మహమ్మారిని తరిమికొట్టాల్సిన బాధ్యత ఉందన్నారు. అన్నింటికన్నా ఆరోగ్యమే ముఖ్యమని, ప్రతి ఒకరూ సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరుకుంటున్నట్లుగా తెలిపారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రస్తుతం అనవసరంగా ఆస్పత్రుల్లో చేరి అడ్డగోలుగా డబ్బును ఖర్చుచేయొద్దని సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సహితం డ్రగ్ మహమ్మారిని నిర్మూలించేందుకు చర్యలు తీసుకున్నట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో శాంతివనం రన్నర్స్ నిర్వాహకులు డాక్టర్ కట్ట శేఖర్, మహేందర్ రెడ్డి, సోమశేఖర్, నర్సింహనాయక్, జర్నలిస్టులు గోడిశాల సోమయ్య, రాజపేట నవీన్ చారి, జీఎం కిషోర్, ఉదయ్, వెంకట్, శ్రీనివాస్త, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలు

**- కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్**

**- కోనగట్టు శివాలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం అందజేసిన పొట్ట ప్రశాంత్**





**చేవెళ్ల జనవరి 22(ప్రజా జ్యోతి):** ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలని కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ అన్నారు. కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ కోనగట్టు శివాలయ అభివృద్ధికి 50 వేల రూపాయలను అందించి సేవాభావాన్ని చాటుకున్నాడు. గురువారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని చేవెళ్ల ప్రసిద్ధ కోనగట్టు శివాలయ అభివృద్ధి కార్యక్రమాలకు చేవెళ్ల వాస్తవ్యులు, కాంగ్రెస్ యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ రూ. 50,000/- యాభై వేల రూపాయలు ఆలయ చైర్మన్ సున్నపు వసంతం, ఆలయ కమిటీ సభ్యులకు అందజేసారు. ఈ సందర్భంగా పొట్ట ప్రశాంత్ మాట్లాడుతూ... ఆలయాలు ఆధ్యాత్మికతకు నిలయాలన్నారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. కోనగట్టు శివాలయం మరింత అభివృద్ధి చెంది భక్తులకు సౌకర్యాలు మెరుగుపడేల తన వంతు సహకారం కొనసాగిస్తానని ఆయన స్పష్టం చేశారు. ఆలయ చైర్మన్ సున్నపు వసంతం మాటాడుతూ... ఆలయ అభివృద్ధికి యువ నాయకుడు పొట్ట ప్రశాంత్ విరాళం అందజేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గుండాల రాములు, అర్థ శేఖర్ రెడ్డి, తలారి కృష్ణ, మాల దేవేందర్, తాళ్ళ రవీందర్, సత్య నారాయణ, ప్రశాంత్, గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డి ఎం ఎఫ్ టి నిధులతో వాటర్ పైప్ లైన్

**బషీరాబాద్ జనవరి 22 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండలం గొట్టిగ కాలన్ గ్రామంలో నీటి సమస్య ఉందని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొత్తూరు మాణిక్ రావు తెలపడంతో వెంటనే డిఎం ఎఫ్ టి నిధులు ఐదు లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం రోజు వాటర్ పైప్ లైన్ పనులు ప్రారంభించడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు కొత్తూరు మాణిక్ రావు మాట్లాడుతూ అడిగిన వెంటనే వాటర్ పైప్ లైన్ కు? నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి మా గ్రామం తరపు నుంచి ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. గ్రామానికి సంబంధించిన అభివృద్ధి విషయంపై ఎమ్మెల్యే ద్వారా ఇంక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని అభివృద్ధిలో ముందు ఉంచుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ రెడ్డి కాజా పటేల్ వార్డ్ మెంబర్స్ బోయిని అనురాధ, శాంతమ్మ, లక్ష్మి, వెంకటప్ప, దస్తప్ప లక్ష్మప్ప గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రణాళికబద్ధంగా చదవడంతో లక్ష్యాల చేరువ : సీఐ

**-ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకం సర్పంచ్ అశోక్**

**-విద్యార్థులు ఉన్నతంగా చదివి సామాజికంగా ఎదగాలి ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాండురంగారావు**

**- ఎస్సి విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ**




**యాచారం, జనవరి 22 (ప్రజాజ్యోతి):** మాల్ జడ్పీ హైస్కూల్లో ఎస్సి విద్యార్థులకు పిఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత స్టడీ మెటీరియల్ అందజశారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్, సిఐ నందీశ్వర్ రెడ్డి, పాఠశాల హెచం, ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాండురంగారావు ఇతరులు పాల్గొన్నారు. తన జీవితమంతా పేద ప్రజల సంక్షేమం కోసమే ఉపయోగిస్తానని సమాజమే తన కుటుంబమని ఫౌండేషన్ వ్యవ స్థాపకులు పాండురంగారావు చెప్పారు. విద్యార్థులు ఉన్నతంగా చదివి ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీలో ఎప్పు డు ముందుంటానని చెప్పారు. ఈ ఏడాది పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రూ. 10 వేల నగదు ప్రోత్సాహం ఇస్తామని సర్పంచ్ అశోక్ తెలిపారు. విద్యార్థులు శాస్త్ర సాంకేతికంగా అభివృద్ధి చెందాలని మంచి ఫలితాలు సాధించాలని సిఐ నందీశ్వర్ రెడ్డి విద్యార్థులను కోరారు. విద్యార్థులు ప్రణాళిక బద్దంగా చదవడం వల్లే ఎంచుకున్న లక్ష్యాలను చేసుకుంటారని చెప్పారు. విద్యార్థులు ఉత్తమ ఫలితాల సాధనలో స్టడీ మెటీరియల్ మరింత ఉపయుక్తంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులు ఉన్నారు.

# బాధిత కుటుంబానికి పీఏసీఎస్ చైర్మన్ పరామర్శ



**తలకొండపల్లి జనవరి22 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని లింగారావుపల్లి గ్రామానికి చెందిన పులికంటి రాజు ప్రమాదవశాత్తు రేకుల ఇంటి పైనుంచి కిందపడి గాయపడ్డాడు. దీంతో హైదరాబాదులోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి గురువారం పరామర్శించారు. హైదరాబాదులోని అవేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని గురువారం తలకొండపల్లి మండల పీఏసీఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి పరామర్శించే వారికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అదేవిధంగా ఏఎంసీ డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి 2వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తదితరులు.

## 37 కుక్కల మృతదేహాలకు పోస్టుమార్టం

### - ఫోరెన్సిక్ లాబరేటరీకి నమూనాలు



**యాచారం, జనవరి 22 (ప్రజాజ్యోతి):** యాచారంలో 37 కుక్కల మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించినట్లు వెటర్నరీ అధికారులు తెలిపారు. యాచారంలో వీధి కుక్కల్ని చంపారన్న జంతు ప్రేమికుల ఫిర్యాదుతో కేసు నమోదు కావడంతో గురువారం పోలీసుల ఆధ్వర్యంలో పూడ్చి పెట్టిన కుక్కల మృతదేహాలను వెలికి తీసి వెటర్నరీ డాక్టర్లు పోస్టుమార్టం చేశారు. పోస్టుమార్టం లో సేకరించిన నమూనాలను తెలంగాణ ఫోరెన్సిక్ లాబరేటరీకి పంపినట్లు వెటర్నరీ డాక్టర్లు చెప్పారు. పోస్టుమార్టం నిర్వహించిన వారిలో డాక్టర్ డి రేఖ, డాక్టర్ వై ఆనంద్ రెడ్డి, డాక్టర్ జి కిరణ్ కుమార్ తో పాటు పలువురు వెటర్నరీ డాక్టర్లు పాల్గొన్నారు.

# విద్యుత్‌ను దుర్వినియోగం చేసుకున్న తలకొండపల్లి ఏఈ

**తలకొండపల్లి జనవరి22 (ప్రజాజ్యోతి);** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకంలో రైతులకు ఉచిత కరెంటు ఇవ్వాలనే నేపథ్యంతో ప్ర జలకు 24 గంటల కరెంటు ఉచితంగా ఇచ్చి ప్రజలకు మరింత చేరువయ్య దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.ప్రజల ఆకాంక్షలను మట్టిలో కలిసి తుంగలో తొక్కుతున్నట్టట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో తలకొండపల్లి మండలంలో కరెంటు ఏఈ చేస్తున్న వింత పోకడను తలకొండపల్లి మండల పరిధిలోని సంగాయిపల్లి,వెల్జాల్ గ్రామ ప్రజలు,రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మండలంలో కరెంటు రాక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రవేట్ వ్యక్తులకు కరెంటు అందించి గోబర్ గ్యాస్ ఉత్పత్తికి వేరుగా ప్రభుత్వం అందించే కరెంటును వినియోగం కోసం ప్రవేటు వ్యక్తులతో అధికారులు కుమ్మక్కై నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిపారు.వెల్జాల్ పీటర్ నుండి విద్యుత్‌ను నేరుగా ప్రవేటు కంపెనీలకు వినియోగం పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.ఆయా ప్రజలు తీవ్రంగా ఈ విషయం పట్ల ఖండించడం జరిగింది.ప్రవేటు వ్యక్తులకు కరెంటు అందించడంలో రైతుల పొలాల నుండి చెట్లు నరికి రైతులకు ఇబ్బంది కలిగే విధంగా రైతులను భయభ్రాంతులకు గురిచేసి ఇస్తానుసారంగా సంగాయిపల్లి గ్రామంలోని ద్యాప లక్ష్మణ్ రెడ్డి అధికార పార్టీ ప్రలోభావంతో ఇష్టానుసారంగా పరిమిషన్ తెచ్చుకొని కరెంటును ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్న తీరును రైతులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.తలకొండపల్లి ఏఈ అధికారి విజయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకంలో రైతులకు ఉచితంగా కరెంటు ఇవ్వాలనే నేపథ్యంతో పాటు ప్రజలకు 24 గంటల కరెంటు ఉచితంగా ఇచ్చి ప్రజలకు మరింత చేరువయ్య దిశలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రజల ఆంక్షలను అధికారులు నట్టల కడుతున్నట్లు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో తలకొండపల్లి మండలంలో కరెంటు ఏఈ చేస్తున్న వింత పోకడను తలకొండపల్లి మండల పరిధిలోని సంగాయిపల్లి,వెల్జాల్ గ్రామ ప్రజలు, రైతుల ప్రజలు ఎద్దేవ చేస్తున్నారు.మండలంలో కరెంటు రాక ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో ప్రవేట్ వ్యక్తులకు ఉచితంగా కరెంటు అందించి గోబర్ గ్యాస్ ఉత్పత్తికి నేరుగా ప్రభుత్వం అందించే కరెంటును వినియోగం కోసం ప్రవేటు వ్యక్తులతో అధికారులు కుమ్మక్కై నిర్లక్ష్యం చేస్తున్నట్లు తెలిపారు. వెల్జాల్ పీడర్ నుండి విద్యుత్‌ను నేరుగా ప్రవేటు కంపెనీలకు వినియోగం పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.ఆయా గ్రామాల ప్రజలు తీవ్రంగా ఈ విషయం పట్ల ఖండించడం జరిగింది.ప్రవేటు వ్యక్తులకు కరెంటు అందించడంలో రైతుల పొలాల నుండి చెట్లు నరికి రైతులకు ఇబ్బంది కలిగే విధంగా రైతులను భయభ్రా ంతులకు గురిచేసి ఇస్తానుసారంగా సంగాయిపల్లి గ్రామ నివాసి ద్యాప లక్ష్మణ్ రెడ్డి ఇది అధికార పార్టీ ప్రలోభావంతో ఇష్టానుసారంగా పరిమిషన్‌తో పాటు కరెంటును ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకుంటున్న తీరును రైతులు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నా రు.తల కొండపల్లి ఏఈ అధికారి విజయ్ కుమార్ పై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రాణం అయినా ఇస్తాం కానీ మా భూములు ఇవ్వము

## రైతులకు న్యాయం జరిగే దాకా పోరాడుటాం

## చేవెళ్ల సాక్షిగా ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంనది

**షాబాద్ జనవరి 22 (ప్రజాజ్యోతి) :** రైతులకు న్యాయం జరిగే వరకు రైతుల పక్షన పోరాడుతామని డాక్టర్ ఆర?స్ ప్రవీణ్కుమార్ అన్నారు. గురువారం షాబాద్‌మండలం కేంద్రం లోని రేగడిదోస్వాడ, మక్తగూడ, తిమ్మారెడ్డిగూడ, వెంకమ్మ గూడ, తాళ్లపల్లి గ్రామాల్లోని రైకుల నుండి బలవంతంగా భూసేకరణ చేపట్టిన అధికారులకు వ్యతిరేకంగా భూ పోరాట సభను షాబాద్ మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యం లో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హజరైన డాక్టర్ ఆర?స్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... ఇయ్యాల ప్రభుత్వం ఏమి చేస్తుందని చేవెళ్ల సాక్షిగా ప్రభుత్వం ఏ విధంగా మోసం చేస్తుంనది. ఇదే చేవెళ్లలో ఇప్పుడు ఉన్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేను తీసుకు వచ్చి ఆనాడు రేవంత్ రెడ్డి చిలుక పలుకులు పలికాడు. ఏ విధంగా అయితే తులం బంగరం ఇస్తారన్నారో, ఏ విధంగా అయితే ప్రతి మహిళకు నెలకు రూ 2500వేలు ఇస్తారనరో, ఏ విధంగా అయితే రూ.4000వేల ఫించన్ ఇస్తారనరో, ఏ విధంగా అయితే స్కూటీలు ఇస్తారన్నారో అమ్మయిలకు, అవిధంగానే ఎస్సీ, ఎస్టీలకు అసైర్డ్ భూములు ఇచిర్రో ప్రభుత్వలు ఆ భూములను నేను పట్టాలు ఇస్తానని చెప్పి ఆ రోజు చేవెళ్ల సాక్షింగా నమపలికాడు. అ మాటలు విని కేసీఆర్ అనాడు ఎన్ని మంచి పనులు చేసిన మరిచిపోయి మన అ మత్తుకు లోనై అ రోజు మనమందరి నుండి ఓట్లు వేయించుకుని అధికార పీఠంపై కుర్చున్నాడు. అధికార పీఠం మీద కుర్చున రేవంత్ రెడ్డి వెంటనే ఉమ్మడి రంగారెడ్డి జిల్లా నేటి వికారాబాద్ జిల్లా లోని లగచర్లలో రిగిజన బిడ్డల భూమి మీదకు పోయిండు. ఎవరి కోసం పోయిండు నీ కోసం పోయిండా, నా కోసం పోయిండా, అల్లుడి కోసం ఫార్మ కంపెనీ కోసం పోయిండు. అల్లుడితో ఫార్మ కంపెనీ పెట్టియానికే రిగిజనుల భూములు దొరికినై అ గిరిజనుల భూముల దగ్గరకు పోయిండు. భూమి లేక కాదు తెలం గాణలో కంపెనీలు పెట్టడానికి భూములు లేక కాదు. ఇదే తెలంగాణలో ఇబ్రహీంపట్నం దగ్గర పోచారం అనే గ్రామంలో పోచారం. చుట్టు పక్కల 17వేల ఎకరాల భూమి ని గత ప్రభుత్వం సేకరించి పెట్టింది. అ భూమిని రియాల్ ఎస్టేట్ వ్యాపారంగా మార్చి ఇక్కడ పేద గిరిజన రైతుల ఎవరైతే ఉన్నారో వాళ్ల భూముల మీదకు పోయిండు. కొడంగల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి మొదటి ప్రభుత్వం ఏమి ప్రచారం చేస్తుంది. ప్రభుత్వ ఇవి సాగుకు పనికి రాని భూములు అని ప్రచారం చేస్తూ ప్రజలందరిని తప్పు త్రోవ పట్టింస్తూ మీడియాను కూడా తప్పు త్రోవ పట్టిస్తుంది. అక్కడ బలులు కూడా గుడ్లు పెటాయి ఆ భూముల్లో కాని అ భూములో వరి పంటలు పండిచుకుంటున్నారు. హైదరాబాద్ చుట్టు పక్కల భూములు పోయిన వేల మంది రైతు కుటుంబాలను కలిసిన అనాడు కూడా భూమి ఇచింద్రు ఇయ్యాల గుడిషలల ఐతుకుతున్నారు. అ విధంగా అనాడు లగచర్లలో రైతుల నుండి భూమి గుంజుకుంటే అధికార యంత్రంగం తోటి పోరాటం చేసి వారి భూములను కొంత వరకు కాపాడుతున్నారు. దాట్లో కూడా పట్నల అవినాష్ రెడ్డి కీలకపాత్ర పోషించిన్నట్లు గుర్తు చేశారు. అదే కోసం పెట్టుకున్నడో ఏమో రేవంత్ రెడ్డి షాబాద్ మీద పడ్డాడన్నారు. కేసీఆర్ సమాయంలో రైతుల సంక్షేమం ఏమిదంగా జరిగింది. మహిళల సంక్షేమ ఎవిధంగా జరిగింది. అదే విధంగా విద్యార్థుల సంక్షేమ ఎమిదంగా జరిగింది. ఒక పేద వారి ఏ విధంగా పైకి తీసుకుపోవాలే అనే విషయంలో కేసీఆర్ ఏ విధంగా ఆలోచించాడు. ఈ పేద వాళ్లను 50 ఏళ్ల నుండి రకారకల ప్రభుత్వలు విళ్లను కేవలం సంక్షేమ పథకాలకే పరిమితి చేసినై, వీరిని ఒక భూమికి గాని సంపదకు గాని ఒక హక్కు దారులుగా చేయాలేదని ఒక బిడ్డ తన తల్లి గర్భంలో ఉండగానే అ బిడ్డ సంక్షేమం కోసం ఆలోచించి వారికి అనకులంగా 15 వేలతో కేసీఆర్ కిట్టు ద్వారా వారికి అందజేసన్నట్లు తెలిపారు. అదే విధంగా వారి చదువుకోసం బడికి పోయ్యేటప్పుడు పెద్ద వాళ్లు ఏవిధంగా ఇంగ్లిష్ చదువుతరో అ విధంగా పేద పిల్లలు కూడా ఇంగ్లీష్ చదువలని వారందరు కూడా డాక్టర్లు, ఇంజనీర్లు కావలని వేయి గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసిందన్నారుడు. 10లక్షల మందికి పైగా తెలంగాణలో పేద వర్గల బిడ్డలకు చదువు ఇప్పించుండు. వారే డాక్ట టర్లు అయిద్రు, ఇంజనీర్లు అయిన్నట్లు తెలిపారు. కంపెనీలు భూములు కొల్పోయిన రైతులకు తగిన నష్టపరిహారం ఇప్పించి వారికి అందులో ఉద్యోగ అవకాశాలు కల్పించిన ఘనత కేసిఆర్ ది అన్నారు. రేవంత్రెడ్డి విషయనికి వస్తే చేవెళ్లలనేమో అసైర్డ్ భూములకు పట్టాలు ఇస్తానవు. మొదమొదట్ట నూపు చేసిన పని లగచర్లలో రిగిజనుల నుండి భూమి గుంజినవు. అప్పుడు రేగడిదోస్వాడ గ్రామానికి వచ్చినవ్ సర్వేనెంబరు 102లో 279 ఎకరాల భూములని గుంజుకుంటున్నావ్. ఎందుకోసం గుంజుకుంటునవో చెపుతలేపు కాని ఈషా ఫౌండేషన్కు ఇస్తారంట. ఈష ఫౌండేషన్ ఎవరిదయ అంటే సద్గురుజెగ్గివాసుదేవ్ అనే ఒక బాబాది. అ బాబాకు చెందిన ఒక ఆశ్రమం ఉంది. అదే ఈషాఫౌండేషన్ ఇది ఎక్కడ ఉంటదయ అంటే తామిళనాడులోని కొయంబతురక్కు 2గంటల ప్రయాణంలో ఒక్క పెద్ద అడవిలో ఉంటది. హైదరాబాద్కు కూట ప్రైవేటు దూరంలో ఉండే మదులలో దాదాపుగా 10వేల ఎకరాలు నుండి 16 వేల ఎకరాల బందువుల భూములు ఉన్నాయి. వారు అ భూములను అభివృద్ధి చేసుకుంటున్నారు. అ భూములకు రేట్లు రవాలని చెప్పి నాలుగు వేల కోట్ల రూపాయాలతో అ భూములను అభివృద్ధి చేసుకునే దుకు ముందుగా అ భూములకు 8 లైన్ల రోడ్డును వేస్తున్నారురన్నారు. అ భూములకు రెట్లు వస్తాయని కూడా ఇటీవల్ల అంతర్జాతీయ సమావేశంను కూడా అక్కడే నిర్వహించరన్నారు.





రేవంత్రెడ్డి నీకు దండం పెట్టుతున్నా ఈ రైతుల నుండి ఈ ఆశ్రమంను నీ భూములో పెట్టుకో అన్నారు. అక్కడ రైతులకు ఇచే ఎకరాకు 800గజాల భూమిని ఆయన భూములు తీసుకుని ఆయ నకే ఇవ్వలన్నారు. కానీ పేద రైతుల దగ్గరకు రవద్దన్నారు. అధికారులు రైతులకు బెదిరించి రైతుల దగ్గర నుండి భూములను లాక్కోవడం చట్టవిరుద్ధమన్నారు. రైతులు ఇష్టంతో ఇస్తే తీసుకోవాలన్నారు. కానీ రేవంత్రెడ్డి ప్రభుత్వంలో ఇలా జరగకుండా బలవంతంగా తీసుకుంటురన్నారు. పేద రైతుల నుండి భూములను లాకుంటే వారి అడ్డ కూలీలు అతరన్నారు. వారి బతుకు రోడ్డుపై పడ్డుతుందన్నారు. ఈ భూముల్లో పెద్ద చెట్లు, గుటలు ఉంటే అప్పల్లో రైతులు జెసిబిలు లేని కాలంలోనే చాలా కష్ట పడి సాగు భూమిగా తయారు చేసుకుని వరి సాగు చేస్తుంటే ఇప్పుడు అ భూమి కవాలంటవ అని నీలదీశారు. కేంద్రంలో బీజేపి ప్రభుత్వం అధికారంలో ఉంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇని అరచకలు చేస్తుంటే ఎందుకు ఉరుకుంటునరో తెలియడం లేదన్నారు. ఇటీవల ఒక న్యూస్ చానల్ ఒక ఐఎఎస్ మీద ఒక మంత్రి మీద అసభ్యకరమైన వాక్యలు చేసింది. దాని తర్వాత ఇంకో ఏబిన్ అనే ఆంధ్రజ్యోతి ఇంకోక పెద్ద వ్యాసం రాసింది. మొత్తం మీద దీనికి పంచయతీ ఎక్కడ ఉందో తెలుసా ఒడిస్సాలో వేల కోట్ల రూపాయాల విలువైన బోగ్గు గణికి సంబంధించిన పంచయతీ. ఈ వేల కోట్ల రూపాయాలను మూగ్గురు కలిసి ఎట్ల పంచుకోవాలో అని చూసింద్రు. ఎక్కడ సందప ఉందో అక్కడ రేవంత్ రెడ్డి, ఆయన మంత్రి వర్గం ఉంటుందన్నారు. ఎక్కడ కష్టలు కన్నీర్లు ఉంటాయో అక్కడ మీరందరు ఉంటురన్నారు. మేము ఉంటుందన్నామన్నారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ సీనీయర్ నాయకులు దేశమల్ల ఆంజనేయులు, విజయ్ ఆర్య, పార్టీ నాయకులు, ఆయా గ్రామాల సర్పంచులు మాజీ సర్పంచులు, మాజీ



ఎంపీటీసీలు, రైతులు తదితరులున్నారు.రేగడిదోస్వాడ మహిళ రైతు బాలమ్మ, లక్ష్మి మాట్లాడుతూ... ప్రభుత్వం మా దగ్గర బలవంతంగా భూములను తీసుకుంటుందన్నారు. అదే విధంగా ఇ భూములో 60శాతం మంది రైతులు ఎస్సీలమే ఉన్నా ము మాకు ఎక్కడ పట్ట భూమిలేదు. అధికారులు మములను బయపెట్టి బలవంతంగా మా భూములను లాక్కోవడానికి చూస్తుంది. మా ఇండ్లలో ఎవరైన చనిపోతే బొందపెట్టడానికి కూడా జాగలేకుండా పోతుందని ఆవేధన వ్యక్తం చేశారు. అదే విధంగా బలవంతంగా తీసుకుంటే మమన్సీ పెంట్రోల్ పోసి తగలబెట్టి మా భూములను తీసుకోవాలన్నారు. ఈ భూములోనే మా పెద్దల బౌకలు ఉన్నాయని మరి మేము చనిపోతే ఎక్కడ బొండ పెడుతరని ఆవేధన వ్యక్తం చేశారు. అదే విధంగా రైతు జంగయ్య మాట్లాడుతూ... మా బతుకుదేరువే ఈ భూమి అన్నాడు. అయితే అధికారులు మమన్సీ బయపెట్టిం భూమి తీసుకుంటే మా పిల్లల పెళ్లిలకు పిల్లకు పోతే మీకు భూమి ఎంత ఉంది అని అడగుతరన్నారు. అప్పుడు మేము ఏమి చెప్పలి మాకు 800గజల జాగ ఉందంటే పిల్లను ఇస్తామ అని అడిగారు. అధికారులు బలవంతంగా సర్వే చేసి మీరు మర్యాదగా ఇస్తే మీరు 800గజాల ప్లాట్ ఇస్తాం లేకుంటే ఇవ్వమని సంతకాలు పెట్టించుకుంటున్నట్లు ఆవేధన వ్యక్తం చేశారు.

# ఇది కేటీఆర్ పై రాజకీయ కక్షసాధింపు చర్యే

**- కేటీఆర్‌పై సిట్ దర్యాప్తును ఖండించిన బీఆర్ఎస్**

**-బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్**



**రాజేంద్రనగర్,జనవరి 22 (ప్రజా జ్యోతి)** మొన్న హరీష్ రావుకు,ఇవాళ కేటీఆర్?కు నోటీసులు ఇవ్వడం రాజకీయ కక్షసాధింపు చర్యేనని బిఆర?స్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పాలనను వదిలేసి,ప్రతిపక్ష నేతలను ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభ ు త్వం రాజకీయ కక్షకు పాల్పడుతుందని విమర్శించారు.విపక్ష నాయకులను వేధించడానికి చేస్తున్న దుర్మార్గమైన చర్య అని అన్నారు.సమయాన్ని వృథా చేయడంతో పాటు రాష్ట్రంలో నెలకొన్న ప్రభుత్వ వ్యతిరేకత నుంచి దృష్టిని మరల్చడానికి నాయకులపై కేసులు వేస్తు న్నారని ఆరోపిం చారు .ఇప్పటికే ఈ కేసులో ఎలాంటి సారాంశం లేదని సుప్రీం కోర్టు స్పష్టం గా తెలిపిందని పేర్కొన్నారు.అధికార పార్టీ నిరాశ , భయంలో కొట్టుమిట్ట డుతుందని అన్నారు. కేవలం రాజకీయ ప్రతీకారం తీర్చుకోవడానికి,బీఆరస్ నాయకత్వాన్ని ఇబ్బంది పెట్టడానికి చేస్తున్న కుట్ర అని ఆరోపించారు.మున్సిపల్ ఎన్నికల వేళ ప్ర జల దృష్టిని మళ్లించేందుకే ఇటువంటి నోటీసులు ఇస్తున్నారని ఆరోపించారు .ం ష్ట్రం లో యూరియా దొరకక రైతులు అల్లాడుతున్నా,రైతు భరోసా ఊసే లేదని ధ్వజమెత్తారు.రేవంత్ రెడ్డి సర్కారు ఆడించినట్లు పోలీస్ యంత్రాంగం ఆడటం విచారకరమని అన్నారు.

# మూడు వసంతాలు పూర్తి చేసుకున్న వెన్నుచూపని భూ పోరాటం

**- త సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్రాచారి**



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 22 (ప్రజాజ్యోతి)** మాట తప్పడం మడమ తిప్పడం సిపిఐ పార్టీ చరిత్రలో లేదని, నిరుపేదలకు పిల్ల పట్టాలు దక్కేవరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తాము అండగా ఉంటామని,ఎన్ని అడ్డంకులు ఎదురైనా,ఆటంకాలు చోటు చేసుకున్న, అక్రమ కేసులు బనాయించిన, మొక్కవోని పట్టుదలతో భూ పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్తూ మూడు సంవత్సరాలు పూర్తిచేసుకుని నాలుగవ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న మన పోరాటానికి నిరుపేదల ఆశీస్సులే కొండంత అండదండలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి అన్నారు. అబ్దుల్లాపూర్ మెట్టు మండలం రావి నారాయణరెడ్డి కాలనీ పేస్ 3 లో భూ పోరాటానికి నాంది పలికి మూడు వసంతాలు పూర్తి చేసుకుని నాలుగో వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భాన్ని పురస్కరించుకొని భూ పోరాట కేంద్రంలో గుడిసెలు వేసుకొని భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలతో కలసి గురువారం సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి నిరుపేద మహిళలు భారీ సంఖ్యలో చేరుకోవడంతో సిపిఐ నాయకులు రెట్టింపు ఉత్సాహంతో నిరుపేదలను ఉద్దేశించి ప్రసంగించారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, భూ పోరాట కమిటీ అధ్యక్షుడు ఆందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ భూ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న సిపిఐ నాయకులపై అక్రమ కేసులు బనాయించారని, ఇక్కడ నిరుపేదలు ఇల్లు కట్టుకొని నివసిస్తే భూస్వాముల భూముల ధరలు పడిపోతాయని అక్కస్సుతో భూ పోరాట కేంద్రంలో మౌలిక వసతుల కల్పనకు తాము పోరాటం కొనసాగిస్తుంటే భూస్వాములు అడ్డుపడుతున్నారని మండిపడ్డారు.అయినా కూడా దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు.అన్ని ఆటంకాలు అడ్డంకులు తట్టుకొని భూ పోరాటాన్ని ముందుకు తీసుకు వెళ్తున్నామని ఏ శక్తి అడ్డువచ్చిన నిరుపేదలకు ఇళ్ల పట్టాలు వచ్చేంతవరకు తమ పోరాటం ఆగదు అన్నారు. ఏ వసతులు లేకపోయినా ఎండా వాన చలిని లెక్కచేయకుండా పగలు రాత్రి కుటుంబంతో సహా గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేదలందరికీ ఆందోజు అభినందనలు తెలియజేశారు.ఇదే పోరాట పటిమతో ముందుకు వెళితే విజయం తథ్యమన్నారు. చలిని సైతం లెక్కచేయకుండా సమావేశానికి విచ్చేసిన మహిళలను అభినందించారు. మన లక్ష్యం ఇళ్ల పట్టాలు దక్కించుకోవడం అని ఆ దిశగా మడమ తిప్పకుండా వెన్ను చూపక ముందడుగు వెయ్యాలని మీకు ఇళ్ల పట్టాలు ఇప్పించే బాధ్యత తాము తీసుకుంటామన్నారు.అనంతరం సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, భూ పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి మాట్లాడుతూ భూ పోరాటం మొదలుపెట్టిన రోజు అడుగు తీసి అడుగు వేయలేని పరిస్థితులు ఉన్నాయని, ఆ పరిస్థితిని మనం మార్చుకొని నిరుపేదలు అడగకపోయినా భూ పోరాట కమిటీ నాయకత్వం రోడ్లు,మంచినీటి సౌకర్యం, సోలార్ లైట్స్ వంటి పలు సౌకర్యాలు సమకూర్చుకున్నామన్నారు. సిపిఐ పార్టీ ఎజెండాతో ముందుకు వెళితే మన కాలనీని అభివృద్ధి చేసుకోవచ్చని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ రంగారెడ్డి జిల్లా నాయకులు సామిడి శేఖర్ రెడ్డి, సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు, మాజీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి,మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హర్సింగ్ నాయక్, మండల సహాయ కార్యదర్శి, మెట్టు వార్డు సభ్యులు కేతరాజు నరసింహ, ప్రజానాట్యమండలి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు గణేష్, ప్రజానాట్యమండలి నాయకులు వేణుగోపాల చారి తదితరులు పాల్గొన్నారు.



## గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలి.

**-సర్పంచ్ లావణ్య మోహన్.**

**మోమిన్ పేట జనవరి 22 (ప్రజా జ్యోతి)** గ్రామ అభివృద్ధికి అందరూ సహకరించాలని గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ కోరారు గురువారం మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో కార్యదర్శి సుప్రియ తో కలిసి గ్రామంలోని సమస్యలు వాడ వాడ తిరిగి పరిశీలించి గ్రామ ప్రజలతో కలిసి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రామ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా సహకరించాలని, గ్రామంలో మౌలిక వసతులు అభివృద్ధి, పరిశుభ్రత, విద్య, ఆరోగ్యం వంటి అంశాల్లో ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు. ముఖ్యంగా యువత, మహిళలు ముందుకు వచ్చి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు.గ్రామస్తులంతా ఐక్యతతో పనిచేస్తే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరి సహకారంతోనే గ్రామం ముందుకు సాగుతుందని వారు తెలిపారు.



## క్రీడలు సృజనాత్మకతను వెలికి తీస్తాయి

**-మండల విద్యాధికారి బాబు సింగ్**





**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 22(ప్రజా జ్యోతి):** వికారాబాద్ మండల విద్యాధికారి బాబు సింగ్ అన్నారు. ట్రస్మా వికారాబాద్ శాఖ ఆధ్వర్యంలో శ్రీ వివేక వాణి విద్యాల యంలో రెండు రోజుల పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఇండోర్ క్రీడల పోటీలు నిర్వహి ంచారు. ఈ పోటీల్లో వికారాబాద్ నియోజకవర్గానికి చెందిన 26 ప్రైవేట్ పాఠ శాలలు పాల్గొన్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన బాబు సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ అధిక వినియోగం వల్ల జ్ఞాపకశక్తి తగ్గడంతో పాటు కళ్లకు హాని కలగవచ్చని హెచ్చరించారు. వందకు వంద మార్కుల కంటే అన్ని రంగాల్లో 80--90 శాతం ప్రతిభ కనబర్చితే అదే నిజమైన విజయం అన్నారు. అనంతరం ట్రస్మా రాష్ట్ర కోర్ కమిటీ సభ్యుడు ఎం. నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులు మార్కులకే పరిమితం కాకుండా సమాజంపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఏఐ వంటి సాంకేతిక పరిజ్ఞానాలకు అనుగుణంగా విద్యార్థులు పాఠశాల దశ నుంచే నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. క్రీడలకు ప్రాధాన్యతనిచ్చేలా పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులను ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహా కార్యదర్శి బసవరాజ్, జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జిల్లా కోశాధికారి వీ. ప్రకాష్ చారి, పట్టణ అధ్యక్షుడు సి. చంద్రశేఖర్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధికారి సుధీర్‌తో పాటు పాఠశాల కరస్పాండెంట్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడే జాతీయ ఓటర్ల దినోత్సవం

**16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జనవరి 25కు బదులుగా జనవరి 23 నిర్వహణ**




**పరిగి, జనవరి 22 (ప్రజాజ్యోతి):** రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాల్లో జనవరి 24, 25 తేదీలు సెలవు దినాలుగా ఉండటంతో, ఈ ఏడాది 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జనవరి 25కు బదులుగా నేడు అనగా జనవరి 23, న ఉదయం 11.00 గంటలకు నిర్వహించనున్నట్లు సాధారణ పరిపాలన (ఎన్నికలు) శాఖ ప్రకటించింది. ఈ నేపథ్యంలో వికారాబాద్ ఆర్డీవో ఈఆర్వో ఆదేశాల మేరకు పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఏఈఆర్వోలు, తహసీల్దార్లు జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ ఏడాది జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని "మై ఇండియా -- మై ఓట్" అనే ప్రధాన థీమ్‌తో పాటు"భారత ప్రజాస్వామ్య హృదయంలో పౌరుడు" అనే ట్యాగ్‌లైన్‌తో నిర్వహించనున్నారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రజల్లో అవగాహన కల్పించడం, యువతను ఓటర్లుగా నమోదు చేయడం, ప్రజాస్వామ్య వ్యవస్థలో పౌరుల భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమాల నిర్వహణలో ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని స్పష్టం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన గడ్డమీది గంగారం గ్రామస్తులు.



**ధారూర్,జనవరి 22( ప్రజా జ్యోతి)** మండల పరిదిలోని గడ్డ మీది గంగారం గ్రామ సర్పంచ్ లక్ష్మి అంజయ్య,ఉప సర్పంచ్ గొల్ల మల్లేశం గ్రామస్తులతో కలిసివికారాబాద్ జిల్లా బీఆర?స్ పార్టీ అధ్యక్షుడు,మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, బీఆర?స్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ పట్టణంలోని ఆయన నివా సంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు దేవేం దర్ నాయక్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు,మాజీ సర్పంచ్ లు అమ ర్నాథ్,చంద్రప్ప,వార్డు సభ్యులు ఎలుక పద్మమ్మ మల్కప్ప,కురువ శ్రీకాంత్,దోమ లక్ష్మ య్య,స్వరూప రమేష్, సంగీత శివకుమార్ లు, గ్రామ పెద్దలు బసవరాజ్,పెద్ద బసప్ప దో మ మొగ్గప్ప, వెల్చాల నరసింహులు,బూమని చంద్రయ్య,ఎలుక భద్రప్ప, వెంకటేశం, గొల్ల కృష్ణ,పందరి రాఘవులు,ఆర్. లక్ష్మయ్య పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం విజయవంతం



**ధారూర్ జనవరి 22(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయంలో మెడిక్యూర్ హాస్పిటల్ వికారాబాద్ డాక్టర్ లలిత అభినవ్ ఆధ్వర్యంలో గురువారంనిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతం అయ్యింది. ఈ సందర్భంగా డాక్టర్ లలిత అభినవ్ మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాల పేదల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు డాక్టర్ లలిత అభినవ్ అన్నారు. ఆరోగ్యం పట్ల ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఆరోగ్యం పైన అవగాహన కల్పించేందుకు తరచూ ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో 460.మందికి వైద్యం అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొలి వెంకటేష్. గ్రామ ఉపసర్పంచ్ మదారి సంగీత యాదప్ప. మెడిక్యూర్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగద్గిరిగుట్ట రోడ మేస్త్రి నగర్ డివిజన్ లో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు.ముఖ్యఅతిథిగా హాజరైన కొలుకుల జైహింద్



**కుత్బుల్లాపూర్ జనవరి 22(ప్రజా జ్యోతి)** జగద్గిరిగుట్ట డివిజన్ రోడ మేస్త్రి నగర్ డివిజన్ శివ మార్కండేయ స్వామి దేవాలయంలో గుదే లిరాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన మార్కండేయ జయంతి వేడుకల కార్యక్రమానికి కొలుకుల జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామి మార్కండేయుడికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గాదే రాజశేఖర్ . తెలంగాణ సాయి. ఎర్ర శంకరయ్య. శ్రీరాములు. అశోక్. బాలకృష్ణ. వెంకటేష్. శేషారెడ్డి రాయి విగ్నేష్. కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# వికారాబాద్‌లో ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



**వికారాబాద్ ప్రతినిధి,జనవరి 22( ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు. గురువారం వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రాతో కలిసి ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితర అధికారులతో ఇసుక రవాణాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనుమతులు లేకుండా జరిగే మాన్యువల్ ఇసుక రవాణాను పూర్తిగా అరికట్టాలని, అక్రమంగా ఇసుక తరలిస్తే వాహనాలను సీజ్ చేసి జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. అక్రమ ఇసుక రవాణా వల్ల ప్రభుత్వానికి ఆదాయ నష్టం తో పాటు పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుందని పేర్కొన్నారు. ఆన్లైన్ పర్మిషన్ ద్వారా మాత్రమే ఇసుక రవాణా జరగాలని, సరిహద్దుల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, ట్రాన్స్‌పోర్ట్ శాఖలతో కలిసి జాయింట్ ఇన్‌స్పెక్షన్లు చేసి నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని, ఆన్లైన్ విధానం ద్వారా బుకింగ్ చేసి పోలీస్ పర్యవేక్షణలో రవాణా జరగాలని తెలిపారు. అనంతరం పాఠశాలల్లో నిర్మాణంలో ఉన్న టాయిలెట్ల పనులను వేగంగా పూర్తి చేయాలని, పెండింగ్?లో ఉన్న భూభారతి దరఖాస్తులను క్లియర్ చేసి నివేదిక ఇవ్వాలని తహసిల్దార్లను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వరి, సుదీర్, జిల్లా పంచాయతీ అధికారి జయసుధ, ఏడీ మైన్స్ సత్యనారాయణ, ట్రాన్స్‌పోర్ట్ అధికారి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భూ కబ్జాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### - మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి

**మొయినాబాద్ :జనవరి 22(ప్రజా జ్యోతి )** ఎవరైనా భూకబ్జాలకు పాల్పడి ప్రజలను బెదిరింపులకు గురి చేస్తూ అక్రమ కబ్జాలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు గురువారం మండల పరిధిలోని పెద్ద మంగళారం రెవెన్యూ పరిధిలోని ప్లాట్స్ 83. 84. -92. 93. నంబర్ గల ప్లాట్లను నలుగురు వ్యక్తులు అక్రమ కబ్జా చేసేందుకు ప్రవేశించి ప్లాట్లకున్న ఫ్రీ కాస్ట్ వాళ్లను పగలగొట్టి చెట్లను నరికి సెక్యూరిటీ గార్డును బెదిరించి డబ్బులు డిమాండ్ చేసినట్టు తెలిసింది పోలీసులు అక్కడికెళ్లి విచారణ చేపట్టగా గూడూరు రాజశేఖర్ గోరకొండ ఆంజనేయులు ప్రొద్దుటూరు పాండు ప్రశాంత్ నలుగురు వ్యక్తులు అక్రమ కబ్జాకు పాల్పడి సెక్యూరిటీ గార్డును బెదిరించి చెట్లు నరికేసినట్లు తెలిసింది దాంతో క్రైమ్ నెంబర్ 33/2026 కేసు నమోదు చేసి ఏ వన్ గూడూరు రాజశేఖర్ కోరుకొండ ఆంజనేయులు ఏ టు ముద్దాయిలుగా గుర్తించి న్యాయస్థానం ముందు హాజరు హాజరు పరిచారు మిగతా ఇద్దరు పరారీలో ఉండడంతో వారి పైన కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఫ్యూచర్ సిటీ పోలీసులు సిఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు,

## విశాల తెలంగాణ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించిన కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్ జనవరి 22(ప్రజా జ్యోతి)** క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలుగు పత్రికా రంగంలో తనదైన ప్రత్యేక గుర్తింపుతో, ప్రజాస్వామ్య విలువలతో కట్టుబడి ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రిక విశాల తెలంగాణ తెలుగు దినపత్రికని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ దినపత్రిక ఎండి జి. సాయి కృష్ణ, తెలంగాణ రాష్ట్ర నెట్వర్క్ ఇంచార్జ్ కె. గౌతమ్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జి పి. బ్రహ్మచారి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొబ్బ రంగారావు, తౌఫిక్, రాజిరెడ్డి, సంతోష్, డాన్ శీను, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



# గాజులరామారం: రాజిరెడ్డి దశదిన కార్యక్రమంలో నివాళులర్పించిన కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ జనవరి 22(ప్రజా జ్యోతి)**

గాజులరామారం వాస్తవ్యులు గోమారం రాజిరెడ్డి దశదిన కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి, ప్రగాఢ సానుభూతి తెలిపిన కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కంటెస్టెడ్ కార్పొరేటర్ కూన శ్రీనివాస్ గౌడ్ ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రాజి రెడ్డి మృదుస్వభావి, స్నేహశీలి, మంచి మనసున్న వ్యక్తి అని ఆయన మరణం చాలా దిగ్భ్రాంతికి గురిచేసిందని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీవీ శ్రీను, కూన రాఘవేంద్ర గౌడ్, యాం సాగర్, నవీన్, అర్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.